



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

మంగళవారం, జూన్ 24 2025 | మెదక్ | పేజీలు :4 వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 253

# ఉప ఎన్నికలలో బిజెపికి షాక్

## గుజరాత్ లో ఆప్ పాగా

- కేరళలో కాంగ్రెస్, బెంగాల్ తృణమూల్
- పంజాబ్ లో ఆప్ అభ్యర్థుల విజయం
- గుజరాత్ లోని కాడి స్థానంలో కమల వికాసం



**న్యూఢిల్లీ** నాలుగు రాష్ట్రాల్లో ఐదు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలలో బిజెపికి షాక్ తగిలింది. ప్రధాని మోదీ స్వంత రాష్ట్రం గుజరాత్ లోని రెండు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలలో ఒక స్థానంలో ఆప్ విజయం సాధించగా, మరో స్థానంలో బిజెపి పాగా వేసింది.. గుజరాత్‌లోని విసావదార్ అసెంబ్లీ స్థానంలో ఆప్ అభ్యర్థి గోపాల్ ఇటాలియా విజయం సాధించగా.. బీజేపీ అభ్యర్థి రెండో స్థానంలో నిలిచారు.. ఈ ఉప ఎన్నికలలో ఆప్ గెలవడంతో తొలిసారిగా గుజరాత్ అసెంబ్లీలో కాల పెట్టనుంది. ఇక గుజ రాత్‌లోని కాడీ స్థానంలో బీజేపీ అభ్యర్థి రాజేంద్ర కుమార్ గెలిచారు. పంజాజ్‌లోని లూథియానా స్థానంలో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అభ్యర్థి సంజీవ్ అరోరా విజయం సాధించారు. కేరళలోని నీలంబూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఆర్యధాన్ శోకత్ సమీప లెఫ్ట్ పార్టీ అభ్యర్థిపై గెలుపొందారు. ఇక, బెంగాల్‌లో కాళీగంజ్ స్థానం నుంచి తృణముల్ అభ్య ర్థి అలిఫా అహ్మద్ భారీ మెజార్టీతో విజయం సాధించారు.

## గుజరాత్‌లో బీజేపీ, ఆప్‌కు చెరో సీటు,

# కేరళలో కాంగ్రెస్ గెలుపు

**న్యూఢిల్లీ:** నాలుగు రాష్ట్రాల్లోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈనెల 19న జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫలితాలు వెలువడుతున్నాయి. గుజరాత్, పంజాబ్, పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాల్లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. తాజా ఫలితాల ప్రకారం, గుజరాత్ ఒక స్థానంలోనూ, ఆమ్ ఆద్మీ పార్టీ ఒక స్థానంలో గెలుపు సాధించాయి. కేరళలోని నిలాంబర్ సీటును కాంగ్రెస్ కైవసం చేసుకుంది. పంజాబ్‌లోని లూథియానా వెస్ట్‌లోనూ ఆప్ పాగా వేసింది. ఆప్ ఆభ్యర్థి సంజీవ్ ఆరోరా 10,637 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు పశ్చిమబెంగాల్‌లోని కలిగంజ్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ సోమవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతానికి 29,000 ఆధిక్యంలో కొనసాగుతూ గెలుపును ఖాయం చేసుకుందిగుజరాత్‌లో బీజేపీ-ఆప్ చెరొకటిగుజరాత్‌లోని కడీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి రాజేంద్ర చావ్డా 39,452 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. ఆయనకు మొత్తం 99,742 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి రమేష్‌భాయ్ చావ్డా కేవలం 60,290 ఓట్లతో ఓటమి పోలయ్యారు. ఆప్ అభ్యర్థి జగదీష్ భాయ్ గణపత్‌భాయ్ చావ్డాకు 3,090 ఓట్లు పోల య్యాయి. కాగా, బీజేపీకి కంచుకోటలా



ఉన్న విసావదర్ నియోజకవర్గాన్ని ఆప్ కైవసం చేసుకుంది. ఆప్ అభ్యర్థి గోపాల్ ఇటాలియా 17,554 ఓట్ల ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థిపై గెలుపొందారు. గోపాల్ ఇలియాకు 75,943 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి కీరిత్ పాటిల్‌కు 58,388 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి నితిన్ రాన్‌పరయకు కేవలం 5,501 ఓట్లు పోలయ్యాయి.నిలాంబర్‌లో కాంగ్రెస్కేరళలోని నిలాంబర్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి 58,388 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి ఆర్యదన్ షౌకత్ 11,000 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) అభ్యర్థి ఎం.సర్వాజ్‌పై 11,077 ఓట్ల ఆధిక్యంతో షౌకత్ గెలిచారు. షౌకత్‌కు 77,737 ఓట్లు రాగా, స్వరాజ్ (సీపీఎం)కు 66,660 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి పీవీ అన్వర్‌కు 19,760 ఓట్లు, బీజేపీ అభ్యర్థి అడ్వకేట్ మోహన్ జార్జికి 8,648 ఓట్లు వచ్చాయి. పంజాబ్‌లో ఆప్ గెలుపపంజాబ్‌లోని లూథియానా వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఆప్ అభ్యర్థి సంజీవ్ అరోరా 10,637 ఓట్ల ఆధిక్యంతో గెలుపు సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆయన విజయం సాధించారు. అటు గుజరాత్‌లోని విసావదర్‌లోనూ ఆప్ అభ్యర్థి గెలవడంతో ఆ పార్టీ సంబరాలు జరుపుకొంటోంది.

# రేపు రైతు భరోసా పండుగ

## సంబరాలు చేసుకుందాం

## డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్,** తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి నిరూపించుకుంది. రైతు భరోసా పథకం కింద కేవలం 9 రోజుల్లోనే కోట్లాది రూపాయల నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేసినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన ఉద్ఘాటించారు. ఇది ఎకరానికి రూ.12,000 చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించబడిందని భట్టి స్పష్టం చేశారు. ఈ భారీ నిధుల విడుదల, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ప్రభుత్వ నిబద్ధతను చాటుతోంది.వ్యవసాయ వృద్ధికి చేయూత..గాంధీభవన్‌లో టీపీసీసీ (తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కోఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క ఈ వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ప్రముఖులు పాల్గొన్నారు.రైతు భరోసా కింద నిధుల పంపిణీ ఈ నెల జూన్ 16న ప్రారంభమై.. జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ స్వల్ప వ్యవధిలో ఇంత పెద్ద మొత్తంలో నిధులను రైతులకు చేరవేయడం ప్రభుత్వ సమర్థతకు నిదర్శనం. వ్యవసాయ పెట్టుబడి కోసం రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ఇది గణనీయంగా తగ్గిస్తుంది. విత్తనాలు, ఎరువులు,

# ఎంపీ రఘునందన్‌రావుని

## చంపేస్తాం.. మావోయిస్టుల వార్నింగ్



**మేడ్చల్:** బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావుని చంపేస్తామని పీపుల్స్ వార్ మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి బెదిరించారు. ఇవాళ(సోమవారం) సాయంత్రంలోగా చంపుతామంటూ ఎంపీని హెచ్చరించారు. తాను మధ్యప్రదేశ్‌కి చెందిన మావోయిస్టునని ఓ ఆగంతకుడు ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడ్డాడు. అయితే ఆ ఫోన్ కాల్‌ని రఘునందన్‌రావు పీఏ ఎత్తాడు. 912143352974 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దమ్ముంటే కాపాడుకోండి అంటూ రఘునందన్‌ని ఆగంతకుడు బెదిరించాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.సోమవారం మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగూడలో రఘునందన్ రావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సమయంలోనే రఘునందన్‌రావుకి ఆగంతకుడి నుంచి ఫోన్ వచ్చింది. వెంటనే రఘునందన్ రావు అప్రమత్తమై తెలంగాణ డీజీపీ జితేందర్‌కి, సంగారెడ్డి ఎస్పీకి, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రఘునందన్ రావు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాల్ నెంబర్ ఆధారంగా విచారణ చేస్తున్నారు. ఎక్కడ నుంచి ఈ కాల్ వచ్చిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై బీజేపీ అగ్రనేతలు ఎంపీ రఘునం దన్‌రావుకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.

## వైద్య కాలేజీల్లో లోపాలు గుర్తించేందుకు కమిటీలు



**హైదరాబాద్, :** రాష్ట్రంలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో లోపాలు గుర్తించేందుకు వైద్య ఆరోగ్య శాఖ 10 కమిటీలు నియమించింది. ఇటీవల జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) రాష్ట్రంలో 26 మెడికల్ కాలేజీల్లో మౌలిక సదుపాయాలు లేవని నోటీసులు ఇవ్వడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది.ఈ కమిటీలు కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వవర్గాల నుంచి అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. త్వరలోనే అధికారిక ప్రకటన రానున్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. ప్రభుత్వం ప్రొఫెషనల్ కాలేజీలకు దాదాపు రూ.8వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి పడిం ది. బకాయిలు చెల్లించేలా ఆదేశించాలంటూ ఐదు కాలేజీల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. మరో వంద కాలేజీలు న్యాయపోరాటానికి సిద్ధమైనట్టు తెలుస్తున్నది. కాలేజీల యజమానులు ఫెడరేషన్‌గా ఏర్పడి, 4 డిమాండ్లను సర్కారు ముందుంచారు. బకాయిలను విడుదల చేయకపోతే పోరాబాట తప్పదని హెచ్చరించారు. ఈ

# భక్తర్గళ్ మానాడు"


## లో అవకాశం అందరికీ థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్



**వెలగపూడి -మధుర మీనాక్షి** అమ్మవారి పవిత్రమైన భూమి మధురైకి, అలాగే శక్తి స్వరూపుడు మురుగన్ నేల తమిళనాడు మట్టికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలి యజేశారు ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ . మధురైలో ఆదివారం నాడు నిర్వహించిన ము రుగ భక్తర్గళ్ మానాడులో ఆయన పాల్గొన్న విష యం తెలిసిందే. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత పవన్ కళ్యాణ్ కార్యక్రమం సంబంధించి సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేసారు. మీరు చూపిన ప్రేమ, భక్తి నాకు అపూర్వ అనుభూతిని కలిగించాయని.. ఈ పవిత్ర భూమి( , ఇక్కడి ప్రజలు ధార్మిక భారతదేశ జీవరూపమే అని అన్నారు.అలాగే "మురుగన్ భక్తర్గళ్ మానాడు" కార్యక్రమానికి అత్యంత భక్తి శ్రద్ధలతో హాజరైన ప్రతి భక్తుడికీ నా కృతజ్ఞతలు. ఈ సమ్మేళనంలో మీ అందరి ఉనికి ఒక దైవానుగ్రహంగా భావించాలి. ఈ భూమి ధర్మ పథాన్ని ముందుకు తీసుకెళ్తున్న ఆదర్శ ప్రదేశంగా నిలిచిందని అన్నారు. ఈ ఘన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యంగా తమిళనాడు అధ్యక్షులు తిరు కడేశ్వర సుబ్రహ్మణ్యం అవర్గళ్, బీజేపీ తమిళనాడు అధ్యక్షులు తిరు నైనార్ నాగేంద్రన్ అవర్గళ్, మాజీ అధ్యక్షుడు తిరు అన్నామలై అవర్గళ్, కేంద్ర మంత్రి తిరు ఎల్. మురుగన్ అవర్గళ్, మాజీ తెలంగాణ గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్ అవర్గళ్, సీనియర్ రాజకీయ నాయకుడు తిరు కే.ఎస్. రాధాకృష్ణన్ అవర్గళ్, అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన అన్ని మత గురువులు, సన్యాసులు, ఇతర గౌరవనీయ అతిథులు, భక్తులకు నా హృదయపూర్వక నమస్సులంటూ పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పథకాలను

# అటకెక్కించారు



**హైదరాబాద్, :** బీఆర్ఎస్ సీనియర్ నేత మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'ఆత్మశుద్ధిలేని యాచార మదియేల.. భాండశుద్ధి లేని పాకమేల..' అన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉందని అన్నారు. సన్నాలకు బోనస్ బంద్. .ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బంద్.. గ్యాస్ బం డకు రాయితీ బంద్.. రాజీవ్ యువ వికాసం అమలు కాకముందే బంద్.. బీఆర్ఎస్ ప్రారంభించిన గొర్రెల పంపిణీ మొత్తానికే ప్రభుత్వం బంద్ చేసిందని హరీష్ రావు ఆరోపించారు.అన్ని పథకాలు బంద్ అయ్యాయి.ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బంద్ అయ్యాయని, మేనిఫెస్టోలో ఊదరగొట్టిన హామీల అమలు సీఎం రేవంత్ ర్శించారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవని.. సీఎం రేవంత్ రెడ్డి మాటలు విని విని విసిగి పోయిన యాదవ, కురుమ సోదరులు గాంధీ భవన్‌కు గొర్రెలు తోలుకొని వచ్చి.. నిరసన తెలియచేసారని అన్నారు. మోసాన్ని గుర్తించి, అన్ని వర్గాల ప్రజలు ఏకమై గాంధీ భవన్‌కు పోటెత్తకముందే ప్రభుత్వం కళ్ళు తెరవాలన్నారు. చెప్పిన గ్యారెంటీలు, ఇచ్చిన హామీలు ఇకనైనా అమలు చేయకుంటే ప్రజల నుండి తిరుగుబాటు తప్పదని హరీష్ రావు అన్నారు.పంచాయతీ నిధులు విడుదల చేయాలి..కాగా మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని మంత్రి సీతక్కకు ఆదివారం హరీశ్‌రావు లేఖ రాశారు. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయి, పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. చేసిన పనులకు బిల్లులు రాక మాజీ సర్పంచ్‌లు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఆ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించిందని, వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని, పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# తెలంగాణలో ఐదురోజులు

## వానలే.. హెచ్చరించిన ఐఎండీ



ఐదురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతా వరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరు పులు, బలమైన ఈదురు గాలులతో వర్షాలు పడు తాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లా లకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, సరిహద్దు వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 5.8 నుంచి 7.6 కిలోమీటర్ల మధ్య ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని చెప్పింది .సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫా బాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగి త్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూ బాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కొనసాగుతాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, నాగర్ కర్నూ ల్ జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలు న్నాయని చెప్పింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపా లపల్లి, ములుగు, కొత్తగూ డెం, ఖమ్మం, నల్గొండ, నిర్మల్,కామారెడ్డి జిల్లాలో వర్షాలు పడుతాయని పేర్కొంది.

# యుద్ధం ప్రారంభించింది మీరే

## కావొచ్చు : ఇరాన్ ఆర్మీ



**అమెరికా :** అణు కేంద్రాలపై అమెరికా దాడు లను ఇరాన్ ఆర్మీ ప్రతినిధి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు అగ్రరాజ్యానికి కీలక హెచ్చరిక చేశారు. తమపై జరిపిన దురాక్రమణకు అమెరికా తగిన మూల్యం చెల్లిం చుకోక తప్పదని అధ్యక్షుడు ట్రంప్‌కు వార్నింగ్ ఇచ్చారు.'ఇరాన్ గగనతల నిబంధనలను ఉల్లం ఘించి అమెరికా అతిపెద్ద నేరం చేసింది. దాని ఫలితం అనుభ వించక తప్పదు. అమెరికాపై మరింత శక్తిమంతమైన చర్యలకు పాల్పడతాం. మా దేశంపై చేసిన దాడికి అమెరికా తగిన మూల్యం చెల్లి ంచుకోక తప్పదు. ట్రంప్.. యుద్ధం ప్రారం భించింది మీరే కావొచ్చు. కానీ దాన్ని ముగి ంచేది మాత్రం మేమే. మా దళాలు ఇజ్రాయెల్ సహా అమెరికాపై దాడికి సిద్ధమవుతున్నాయి' అని ఇరాన్ ఆర్మీ ప్రతినిధి ప్రకటించారు .అమెరికా భీకర దాడి..అందరూ ఊహించి నట్టుగానే ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా యుద్ధరంగంలోకి దిగింది. ఇరాన్ విషయంలో రెండు వారాల్లో నిర్ణయం తీసు కుంటామని చెప్పి రెండు రోజుల్లో దాడులకు తెగబడింది. స్థానిక కాలమానం ప్రకారం ఆది వారం తెల్లవారుజామున ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలు లక్ష్యంగా బంకర్ బస్టర్ బాం బులతో అమెరికా విరుచుకుపడింది. ఆపరేషన్ 'మిడ్‌నైట్ హ్యామర్' పేరిట ఎంతో పకడ్బందీగా జరిపిన ఈ దాడులను 25 నిమిషాల్లో ముగించింది. సుమారు 125 యుద్ధ విమా నాలు, ఏడు బీ-2 స్టెల్త్ బాంబర్లతో దాడి చేసి ంది. జలాంతర్గామి నుంచి ప్రయోగించిన స్టెల్త్ బాంబర్లు రెండు అణు కేంద్రాలపై బంకర్ బస్టర్ బాంబులను జారవిడువగా, మరో అణు కేంద్రంపై క్షిపణులతో దాడికి పాల్పడింది. బంకర్ బస్టర్ బాంబులు భూగర్భంలోని బంకర్లలోకి చొచ్చుకుపోయి అణు కేంద్రాలను ధ్వంసం చేశాయి.

# దేశానికి వెన్నుముకైనా రైతులను గుండెల్లో పెట్టుకొని చూసేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**
**ముస్తాబాద్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**

,జూలై24( ముస్తాబాద్-ప్రతి నిధి ):
దేశానికి వెన్నుముకైనా రైతులను గుండెల్లో పెట్టుకొని చూసేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి,చీకోడ్ గ్రామాలలో రాష్ట్రంలో రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో ఆ గ్రామంలోని రైతులతో నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలేభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ, ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేసామని, రాష్ట్రంలో దాదాపు 30 లక్షల రైతులకు వారి యొక్క





ఖాతాలో వేసి 25 వేల కోట్ల వరకు రుణమాఫీ అయిందని అన్నారు. పండించే ప్రతి రైతులకు లబ్ధి చేకూర్చాలని ఉద్దేశంతో వ్యవసాయ అధికారులతో మళ్ళీ సర్వే చేయించి కేవలం పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు ప్రభుత్వం విడుదల చేసిన దని అన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలుకు 500 చెప్పిన బోనస్ చెల్లించడం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. అభివృద్ధిని ఓర్వలేక టిఆర్ఎస్ నేతలు వారి స్థాయిని మించి అహంకారతము తో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఇంకోసారి కాంగ్రెస్ పార్టీపై గాని మా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై గాని ఇష్టానుసారంగా మాట్లాడితే నాలుక చీరేస్తామని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చికోడు గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పు రమేష్, చిప్పలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీను, గజ్జల రాజు, శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దుకాణాలను అర్హులకి ఇవ్వాలి

బెల్లంపల్లి ఆర్సి భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో అర్హులకే బెల్లంపల్లి పట్టణం లోని కూరగాయల మార్కెట్ లో శెటర్స్ షాప్స్ ఇవ్వాలని అనర్హులను జాబితా నుండి తొలగించాలని మార్కెట్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్ మాట్లాడుతూ 30,40 సంవత్సరాల నుండి కూరగాయల అమ్ముతూ ఎండనక వాననక జీవనం సాగిస్తున్న వారికి మార్కెట్లో షెటర్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ సంబం ధించిన కౌన్సిలర్ భార్యలకు బంధువులకు షట్టర్లు కేటాం ఐంచారు. కాంగ్రెస్ అండదండలతోనే ఈ అవకతవకలు జరిగా యని అన్నారు అంతేకాకుండా ఏ రోజు వాళ్ళు కూరగాయల మార్కెట్లో అమ్మారని లంచాలు తీసుకుని షాప్ లు కేటాం ఐంచారా అని



అడిగారు. అర్హులైన వారికి కాకుండా అనర్హుల పేర్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ అర్హులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని అర్హులైన నిరుపేద చిరు వ్యాపారుల పక్షాన కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్, తాండూర్ మండలం ఇంచార్జ్ మద్దెర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు దూది ప్రకాష్, బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శంకర్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కుని రాజుల అరవింద్, పట్టణ ఉపాధ్యక్షులు బాసబోయిన యుగేందర్, సల్లం సుమలత, పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్, చింతకింది లావణ్య, షేక్ గౌస్ బాబా, కోదాటి కళావతి,రాజేశ్వరి, కార్యకర్తలు కూరగాయల మార్కెట్ చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను తప్పనిసరిగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జూన్ 23 : సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు), రోహిత్ సింగ్ (రెవెన్యూ) లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుండి విజ్ఞాపన లను స్వీకరించి..ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈనాటి గ్రీవెన్స్ కార్యక్రమనికి 74 విజ్ఞప్తులు వచ్చాయి అందులో కొన్నింటి వివరాలురఘునాధపల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన సరగండ్ల రంజిత్ తల్లిదండ్రులు చనిపోవడంతో నానమ్మ దగ్గర ఉండి పదవ తరగతి వరకు చదువుకున్నానని, నానమ్మ కూడా చనిపోవడంతో ఒంటరి వాడిగా మిగిలానని, ఉన్నత విద్య (ఇంటర్) చదివేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి అందించాడు. నర్మెట్ట మండలం సూర్యబండ తండా కు చెందిన కేలోత్ అనిత, భర్త రవి దరఖాస్తు అందిస్తూ తమకు ఇల్లు లేదని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. జనగామ లోని రైతులకు వ్యవసాయంలో సాంకేతిక విజ్ఞానం అవసరముందని, అందుకు నూతన వంగడాలపై అవగాహన కల్పించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాల్సిందిగా రైతులు యమ్. యాదగిరి, రామకృష్ణ, భూక్య చందు నాయక్ లు విజ్ఞాపన అందించారు. జనగామ మున్సిపాలిటీ లో హనుమకొండ రోడ్ లోని సర్వే నెం.56 వెంచర్ పై కోర్టు కేసు కొట్టివేశారని, ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతించాలని సొసైటీ అధ్యక్షుడు నానాజీ, ఇండ్ల పట్టా దారులు వీర్ రెడ్డి, నరసమ్మ తదితరులు లోని సర్వే నెం.56 వెంచర్ పై కోర్టు కేసు కొట్టివేశారని, ఇళ్ల విజ్ఞప్తి అందజేశారు. గ్రీవెన్స్ అనంతరం వివిధ అంశాల పైన కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ....ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి సాధించాలన్నారు భూ భారతి క్రింద స్వీకరించిన దరఖాస్తులను 100% పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పెరగాల్సిన అవసరం ఉందన్నారు రైతులకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయని.. ఫెర్టిలైజర్స్ కోసం రైతులు షాపులకు వస్తున్నందున.. నకిలీ విత్తనాల అమ్మకం జరగకుండా అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులపై గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా త్రాగునీటి పైన దృష్టి పెట్టాలని...ఇండ్లలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అలాగే దోమల నివారణకు ఫాగింగ్ కు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని.. మున్సిపాలిటీలో సంబంధిత అధికారులు శానిటేషన్ నిర్వహణను పక్కాగా చేపట్టాలన్నారు ఈ గ్రీవెన్స్ డే లో డిప్యూటీ కలెక్టర్ లు సుహాసిని, హనుమంత్ నాయక్,జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ లు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, డి.ఆర్.డి.ఓ.వసంత, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను పకడ్బందీగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఎరువుల లభ్యత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి, జూన్ 23: ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఎరువుల లభ్యత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం జిల్లాలో పెంచేందుకు వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పట్ల ఆసక్తితో ముందుకు వచ్చిన రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవద్దని, సబ్సిడీ, డ్రిప్ ఏర్పాటు, మొక్కలు నాటడం త్వరితగతిన జరిగిపోవాలని, రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కలు, రైతులకు సబ్సిడీ త్వరితగతిన అందించాలని అన్నారు ప్రస్తుత సంవత్సరం 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ లక్ష్యం చేరుకునేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 880 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు రైతులు ముందుకు వచ్చారని, వీరికి అవసరమైన మంజూరు ప్రక్రియ త్వరగా అందించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఆయిల్ పామ్ పంట



దిగుబడి చాలా అద్భుతంగా వస్తుందని, రైతుల వద్ద నుంచి కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేస్తున్నారని, ప్రస్తుత సీజన్ లో 100 ఎకరాల వరకు ఆయిల్ పామ్ పంట దిగుబడి వస్తుందని అంచనా వేసామని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ ఛానల్ లలో ఆయిల్ పంప్ పంటలు సాగు చేస్తున్న రైతులకు వస్తున్న ఆదాయం వివరాలతో మంచి ప్రోగ్రామ్ ప్రసారం అయ్యేలా చూడాలని అన్నారు. 100 ఎకరాల వరకు ఒకే స్ట్రెచ్ లో రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేస్తే కంపెనీ ప్రతినిధులు ఆయిల్ మిల్ ఏర్పాటు చేస్తారని అన్నారు. 10 ఎకరాల కంటే ఎక్కువ భూములు ఉన్న రైతులను ముందు టార్గెట్ చేస్తూ వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయిల్ పామ్



సాగు విస్తరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారికి లక్ష్యాలను కేటాయించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖకు సూచించారు. వర్షా కాలంలో రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలని, ప్రతి మండల కేంద్రం పరిధిలో ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ వివరాలను పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రైతు వేదిక వద్ద రేపు సాయంత్రం 5 గంటలకు జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి కనీసం 300 మంది రైతులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ జూన్ 23 :
ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో డయేరియా వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్ర మానంతరం "స్టాప్ డయేరియా" పోస్టర్ను ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జులై 31వ తేదీ వరకు వైద్య ఆరోగ శాఖ ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా క్యాంపియన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలలో అస్వస్థతను తగ్గించడానికి, డయేరియా నిర్మూలనకు, శిశు మరణాలు సంభవించకుండా చేసేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ఐదు సంవత్సరాలలో పిల్లలందరికీ ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అందజేస్తారని, ఆరోగ్య సిబ్బంది సూచించిన విధంగా వాడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పాఠశాలలో జింక్ కార్నర్ లను ఏర్పాటు చేసి తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఎంఈఓ లు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. శు భ్రమైన తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత వంటి విషయాలను గురించి ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ఆరోగ్య సిబ్బంది పై ఉందని అన్నారు. అనంతరం ఈనెల 26న అంతర్జా తీ



య మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వం ర్యంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ప్రజావాణికి 263 దరఖాస్తులు సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమానికి 263 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీల సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు బదిలీ చేశారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిటిడిఓ పవన్ కుమార్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకుల పంపణీ

మంచిర్యాల జిల్లా.రామకృష్ణాపూర్
జంతు ప్రేమికుల సంఘం వ్యవస్థాపక అధ్య క్షులు బాబురావుకోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరుపేదలైనటువంటి ఐదు కుటుంబాలకు నిత్య వసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రతినెల ఇప్పటికి నాలుగు నెలల నుంచి వారి ఉదార హృదయంతో నిరుపేదలకు సహాయం చేస్తున్నటువంటి మీసాల సతీశ్ కుమార్ వారి భార్య మీసాల ఆశ్లేష తల్లి జ్యోతి వారి మిత్రులు మీసాల కళ్యాణ్ కుమార్ నిమ్మల సంతోష్ రెడ్డి



ఎల్లంగన్ హరీష్ రెడ్డి కేశవరపుసత్య వెంకట్ మేడిపల్లి. రోహిత్ రెడ్డి వారి ఐదుగురికి ధన్య వాదాలు కార్యక్రమంలో రామిడి కుమార్ గ్యాస్ శ్రీనివాస్ నల్ల సత్యనారాయణ రామిడి లక్ష్మి కాంత్ బత్తుల మీనయ్య పాల్గొన్నారు

# ఎస్ బి ఐ. బ్యాంక్ వారి మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

బాన్సువాడ ప్రతినిది. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో సోమవారము మెగా రక్తదాన శిబిరం ఎస్బిఐ బ్యాంకు ఆధ్వంర్యంలో నిర్వహించారు. ఎస్బిఐ బ్యాంకు..ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువతి యువకులు పాల్గొని తమ రక్తాన్ని ఉచితంగా దానం చేశారు. 70 మంది యువతి యువకులు 70 యూనిట్ల రక్తాన్ని డొనేట్ చేశారు .ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఎస్బిఐ మెయిన్




బ్రాంచ్ మేనేజర్ సునీల్ అందవార్. నిజాంసాగర్ మేనేజర్ భాస్కర్ రావు, ఎల్లారెడ్డి మేనేజర్ రమేష్, నవీన్. తాడ్కోల్ రోడ్డు బ్రాంచ్ మేనేజర్ స్వామి బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని అబ్జర్వ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

**- బాన్స్వాడ బిజెపి నాయకులు**

బాన్స్వాడ ప్రతినిధి. బాన్సువాడ పట్టణం లోని టీచర్స్ కాలనీలో ఒక వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి భవనం నిర్మించాడు నిర్మించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని కోరుచు సోమవారం బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు.. బాన్సువాడ పట్ట ణంలో అక్రమంగా 10% ల్యాండ్లు కబ్జాలు చేస ుకొని భవనాలు నిర్మించుకుంటున్నారని మున ి్సపల్ అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల కబ్జా దారులు విచ్చలవిడిగా కబ్జాలు చేస్తున్నారని వారి పైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరుచు వినతిపత్రం ఇవ్వడం జరిగింది లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన



కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్యావరణ జిల్లా కో కన్వీనర్ ప్రకాష్ పటేల్ బిజెపి జిల్లా ఉపా ధ్యక్షులు లక్ష్మీనారాయణ బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి బిజెపి పట్టణ కార్యదర్శి గజ్జల మహేష్ సాయి బిజెపి నాయకులుచీకట్లరా తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల గురుకుల పాఠశాలను
## ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పోచారం.


బాన్సువాడ ప్రతినిధి.
బాన్సువాడ డివిజన్ నసుల్లాబాద్ మండలం దుర్గి గ్రామ శివారులో గల గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ప్రభుత్వ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి మౌలిక వసతులు ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం విద్యా బోధన పలు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితం రాత్రి విధి నిర్వహణలో పాఠశాల ఆవరణలో మృతి చెందిన ఉపాధ్యాయురాలు మామిడి స్వప్న



మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రజాప్రతినిధులు నాయకులు పోచారం వెంట ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారం.

బాన్సువాడ ప్రతినిధి.
బాన్సువాడ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ను కలిసి లబ్ధిదా రులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందిం చారు. ఒక 107 మందికి 35,41,000 రూపా యలు సీఎం ఆర్ అఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పేదల సంక్షేమానికే ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ వ్యవసాయ సలహా దారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ



కార్యక్రమంలో నియోజవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి




పాపన్నపేట,జూన్,23,మెదక్ టుడే న్యూస్:
పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఏఎస్సై తుక్కయ్య కథనం మేరకు వివరాలు...గ్రామానికి చెందిన చింతకుంట గంగయ్య(46) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల కొంతకా లంగా ప్రతి నిత్యం మద్యం సేవిస్తున్నా డు. ఈనెల 15న సాయంత్రం మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. రోజు మద్యం సేవిస్తే ఎలా అని భార్య అనడంతో మనస్తాపం చెందిన అతను అదే రోజు మద్యంలో పురుగు మందు కలిపి సేవించాడు. ఇంటికి వచ్చి వాంతులు చేసుకున్నాడు. ఇంట్లో వారు అడిగిన ఏమీ చెప్పలేదు. ఈనెల 19న చికిత్స నిమిత్తం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెం దాడు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కూతు ళ్లు ఉన్నారు. కూతురు భవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...

మంగళవారం, జూన్ 24 2025

# ఘనంగా డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్

**బాన్సువాడ ప్రతినిధి.** భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ ను ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటరు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ..భారత దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన నిజమైన దేశభక్తుడు.దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఒకే దేశంలో ఉండరాదని ఆర్టికల్ 370 వెంటనే రద్దు చేయాలనే ఉద్యమ క్రమంలో1953 జూన్ 23వ తేదీన బలిదానం కావడం జరిగింది.గొప్ప జాతీయవాద నాయకుడు, భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, ఆయన కలలు కన్న ఏక్ భారత్ మరియు శ్రేష్ఠ భారత్ ను స్మరించు కోవాల్సిందిగా కోరుచున్నాము.. ఈ కార్యక్రమంలో.పర్యావరణ



కోకన్వీనర్ ప్రకాష్ పటేల్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు మరియు జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పైడిమాల లక్ష్మీనారాయణ,జిల్లా సెక్రెటరీ పయ్యల శంకర్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి రుద్రూర్ మండల అధ్యక్షులు హరి, బీర్కూర్ మండల అధ్యక్షులు సాయి



కిరణ్ బాన్సువాడ పట్టణ మాజీ అధ్యక్షులు ప్రసాద్, బాన్సువాడ జనరల్ సెక్రెటరీ చిరంజీవి, బాన్సువాడ పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, గుడుగుట్ల అనిల్ కుమార్, బీర్కూర్ జనరల్ సెక్రెటరీ యోగేష్, బిజెపి నాయకులు చీకట్ల రాజు, భాస్కర్ రెడ్డి,విశాల్,డీజే సాయి. తదితరులు పాల్గొన్నారు.

### సోమవారంరోజు జిల్లా పోలీస్ కార్యాలయం లో పోలీస్ బ్యాండ్ ట్రైనింగ్ లో మెదక్ జిల్లా రెండవ స్థానం పొందినందుకు జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు సిబ్బందిని అభినంధించారు.





**మెదక్ జూన్ 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫిబ్రవరి 5 తేదీన ప్రారంభం అయ్యి జూన్ 20 వ తేదీన జరిగిన పస్సింగ్ అవుట్ పరేడ్ లో బాగంగా మెదక్ జిల్లా 2 వ స్థానం పొందడం జరిగింది. ్వతి తక్కువ సమయం లో మంచి శిక్షణ పొంది అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రెండవ స్థానం పొందినందుకు గాను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డు మంజూరు చేశారు.ఠి భవిష్యత్తులో జరిగిబోయే పోలీస్ డ్యూటీ మీట్ లో కూడా మంచి ప్రతిభ కనబరిచి అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ కు సెలెక్ట్ కావాలని అన్నారు.రిఫ్రెష్ కోర్స్ లో బాగంగా మెదక్ జిల్లా కు చెందిన నార్కోటిక్ (డాగ్) జగిలానికి కూడా రెండవ స్థానం పొందన ందుకు జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ మం జూరు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదన పు ఎస్పీ . ఎస్ మహేందర్ మరియు ఆర్ ఐ లు రామ కృష్ణ మరియు శైలందర్ మరియు ఆర్ఎసై. నరేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**- బాన్సువాడ బిజెపి నాయకులు.**

**బాన్సువాడ ప్రతినిధి.** బాన్సువాడ పట్టణంలోని గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని సోమవారం బాన్సువాడ మండల విద్యాధికారి నాగేశ్వరరావు కు వినతి పత్రాన్ని అందజేశారు. బాన్సువాడ పట్టణంలో ప్రైవేటు పాఠశా లలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయని ఆ పాఠశాలలకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తరగతులు నిర్వహి స్తున్నారని అలాంటి పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాల పేరిట విచ్చలవిడిగా డబ్బు లు తీసుకుంటున్నారని అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకో వాలని, అధిక ఫీసులు వసూలు చేయడంవల్ల పేద మధ్యతరగతి



విద్యార్థులు చదువును మధ్యలో ఆపేసే పరిస్థితి ఏర్పడిం దని,అలాంటి పాఠశాల పైన శాఖపరమైన అని కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచూ వినతి పత్రం అందజేశారు లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో..పర్యావరణ కోకన్వీనర్ ప్రకాష్ పటేల్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మరియు జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్ బాన్సువాడ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస జిల్లా ఉపాధ్యక్షులు పైడిమాల లక్ష్మీనారాయణ , జిల్లా సెక్రెటరీ పయ్యల శంకర్ గౌడ్ , బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి, అధ్యక్షులు సాయి కిరణ్ బాన్సువాడ పట్టణ మాజీ అధ్యక్షులు ప్రసాద్ , బాన్సువాడ జనరల్ సెక్రెటరీ అందే చిరం జీవి మరియు బాన్సువాడ పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్ , బాన్సువాడ కార్యకర్తలు చీకట్ల రాజు భాస్కర్ రెడ్డి విశాల్ డీజే సాయి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు జవాబీదారుగా పని చేయాలి



**ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలి 119 దరఖాస్తుల స్వీకరణజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జూన్ 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
అధికారులు జవాబీదారుగా విధులు నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ , అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాస రావు, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలని , ప్రజావాణిలో మొత్తం 119 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు రెవెన్యూ భూ సమస్యలకు సంబంధించి-50, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,- 20, పింఛన్లు -03, ఎంప్లాయిమెంట్ -05, ఇతర సమస్యలు -41 మొత్తం 119 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఒలంపిక్ క్రీడలతో స్నేహం, సౌభ్రాత్రుత్వం,శాంతియుత, దృఢత్వం,మరియు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడం.

**- చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి**

**చేగుంట జూన్ 23 మెదక్ టుడే న్యూస్** ఒలంపిక్ క్రీడలు పూర్తి చరిత్ర తెలుసుకోవాలంటే పురాతన గ్రీస్ నుండి ఆధునిక కాలం వరకు వీటిని పరిశీలించవచ్చు పురాతన ఒలంపిక్ క్రీడలో క్రీస్తుపూర్వం ఎనిమిదో శతాబ్దం నుండి క్రీస్తుశకం నాలుగవ శతాబ్దం వరకు ఒలంపియాలో జ్యూస్ దేవతను గౌరవించడానికి జరిగాయి. ఆధునిక ఒలంపిక్ క్రీడలు 1896లో గ్రీస్ దేశంలోని ఏథెన్స్ లో ప్రారంభమయ్యాయి. బారన్ పియరి ఢీకొబెర్టన్ చొరవతో జరిగాయి. పురాతన ఒలంపిక్ క్రీడలు గ్రీకు దేవత జ్యూస్ ను గౌరవించడానికి ఒలంపియాలో ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరిగే మతపరమైన పండుగలో భాగంగా జరిగేవి. మొదటి రికార్డు చేయబడిన క్రీడలు క్రీస్తుపూర్వం 1876 లో జరిగాయి అయితే ఈ క్రీడలు కనీసం 500 సంవత్సరాల క్రితం ప్రారంభమయ్యాయని నమ్ముతారు. పురాతన ఒలంపిక్ క్రీడల్లో పరుగు పందెం, మల్లయుద్ధం, గుర్రపు స్వారి, కత్తి యుద్ధం క్రీడల్లో మొదట పోటీలు ఉండేవి. క్రీస్తు శకం 393లో రోమన్ చక్రవర్తి తియోడోస్ డోసియస్ వాటిని నిషేధించే వరకు క్రీడలు కొనసాగాయి. పురాతన ఒలంపిక్ క్రీడల నుండి ప్రేరణ పొందిన బారన్ పియరి ఢీకొబెర్టన్ 1894లో అంతర్జాతీయ ఒలంపిక్ కమిటీ ఐఓసిని




స్థాపించారు. 1896లో గ్రీస్ దేశం లోని ఏథెన్స్ లో మొదటి ఆధునిక ఒలంపిక్ క్రీడలు జరిగాయి. అప్పటినుండి ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి వేసవి ఒలంపిక్ క్రీడలు జరుగుతున్నాయి. 1924 నుండి శీతాకాలపు ఒలింపిక్ క్రీడలు కూడా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి వేసవి ఒలంపిక్ క్రీడలకు ప్రత్యామ్నాయంగా జరుగుతాయి. ఒలంపిక్ ఉద్యమం యొక్క లక్ష్యం యువతను క్రీడల ద్వారా ఒలంపిక్ సిద్ధాంతానికి అనుగుణంగా శాంతియుత మరియు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడానికి దోహదపడడం ప్రపంచంలోని వివిధ దేశాల




నుండి అథ్లెట్లు ఒలంపిక్ క్రీడలలో పాల్గొంటారు. మరియు వారి దేశం కోసం పోటీ పడతారు ఒలంపిక్ క్రీడలు, క్రీడలు స్నేహం మరియు సౌభ్రాత్రుత్వం కోసం ఉద్దేశించినవని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, చేగుంట మండలం ఏం,ఈ,ఓ నీరజ,ఉమ్మడి మెదక్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కరణం గణేష్ రవికుమార్, అ ఐతపరంజ్యోతి,ఫిజికల్ డైరెక్టర్లు శారద, శంకర్, ప్రవీణ్, కరణం మల్లీశ్వరి, పీఈటీలు స్వామి, బాలరాజ్ యువతీ యువకులు క్రీడాకారులు క్రీడాకారిణులు ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు దాదాపు 500 మంది వరకు పాల్గొన్నారు

# గంజాయిరహిత సమాజ నిర్మాణమే మనందరి లక్ష్యం కావాలి.. తాండూర్ సీఐ



**తాండూర్, జూన్ 23 :**
నేటి యువత, ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల)కు దూరంగా ఉండాలని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి అన్నారు. చదువుపై శ్రద్ధ పెట్టి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, గంజాయి రహిత సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని సీఐ పిలుపునిచ్చారు. 'యాంటీ-డ్రగ్ అవేర్నెస్' వారోత్సవాల్లో భాగంగా సోమవారం తాండూర్ సర్కిల్ కార్యాలయంతో పాటు మాదారం పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తంగళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచేత మొక్కలు నాటించారు సీఐ.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో కలిగే నష్టాలను వివరించారు. 'విద్యార్థి దశ మీ జీవితానికి అత్యంత కీలకమైన పునాది. ఈ సమయంలో ఆకర్షణలకులోనై గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారమమవుతుంది. ఇది మీ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, మీ కుటుంబాన్ని, మీ కలలను కూడా నాశనం చేస్తుంది. ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ చాలా కఠినమైనది, ఒకసారి ఈ కేసులో చిక్కుకుంటే జీవితాంతం దాని పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది. కాబట్టి, మీరంతా చైతన్యవంతులై, మీ స్నేహితులను కూడా ఈ వ్యసనం వైపు వెళ్లకుండా కాపాడాలి" అని ఆయన విద్యార్థులకు హితవు పలికారు. అంతేకాదు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా.. గంజాయి దుష్ప్రభావాలను కళ్ళకు కట్టినట్లు చూపే దృశ్యరూపక వీడియోలను ప్రదర్శించి, వారికి అవగాహన కల్పించారు సీఐ.అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టేషన్ ఆవరణలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు సీఐ. పర్యావరణాన్ని కాపాడడంతో పాటు, విద్యార్థుల్లో జీవితానికి అత్యంత కీలకమైన పునాది. ఈ సమయంలో ఆకర్షణలకులోనై గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారమమవుతుంది. ఇది మీ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, మీ కుటుంబాన్ని, మీ కలలను కూడా నాశనం చేస్తుంది. ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ చాలా కఠినమైనది, ఒకసారి ఈ కేసులో చిక్కుకుంటే జీవితాంతం దాని పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది. కాబట్టి, మీరంతా చైతన్యవంతులై, మీ స్నేహితులను కూడా ఈ వ్యసనం వైపు వెళ్లకుండా కాపాడాలి" అని ఆయన విద్యార్థులకు హితవు పలికారు. అంతేకాదు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా.. గంజాయి దుష్ప్రభావాలను కళ్ళకు కట్టినట్లు చూపే దృశ్యరూపక వీడియోలను ప్రదర్శించి, వారికి అవగాహన కల్పించారు సీఐ. సామాజిక బాధ్యతను పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. సర్కిల్ పరిధిని గంజాయి రహితంగా మార్చేందుకు పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తోందని, ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిరోజూ వినూత్న కార్యక్రమాలు చేపడుతు న్నామని సీఐ తెలిపారు. ప్రజల్లో చైతన్యం, వారి సహకారంతోనే గంజాయిని పూర్తిగా నిర్మూలించగలమని, తద్వారా నేరరహిత సమాజాన్ని స్థాపించగలమని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాదారం ఎస్సై సౌజన్య, శిక్షణ ఎస్ఐ అనూష, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేగుంట పోలీస్ స్టేషన్ రైల్వే గేట్ దగ్గర 45 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ శాంక్షన్ 18 నెలలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాను.

**- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**

**చేగుంట జూన్ 23 మెదక్ టుడే న్యూస్** గత కొన్ని సంవత్సరాలుగా చేగుంట లోని రైల్వే గేటు దగ్గర చేగుంటతో పాటు చుట్టుపక్కల గ్రామాల చిరకాల వాంఛ అయినటువంటి రైల్వే ఓవర్ బ్రిడ్జి 45 కోట్లతో సాంక్షన్ అయినట్టు ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసేటప్పుడు చేగుంట చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మేజర్ గా రెండు కోరికలు కోరినట్టు అందులో ఒకటి రెడ్డిపల్లి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు ఉన్న రెడ్డిపల్లి బైపాస్ వద్ద బ్రిడ్జి ఇంకొకటి చేగుంట పోలీస్ స్టేషన్ దగ్గర రైల్వే గేట్ మెదక్ వెళ్లే దారిలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సాంక్షన్ చేయాలని కోరారు. రెడ్డిపల్లి బైపాస్ వద్ద చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 174 మంది ప్రాణాలు కోల్పోయారని అందులో ముఖ్యమైన ముఖ్యంగా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన దాదాపు 78 మంది చనిపోయారని ఈ రెండు పనులు సాంక్షన్ చేస్తే తప్పకుండా గెలిపిస్తామని వారు



వాగ్దానం చేశారని, 2016లో 2018లో బిజెపి పార్టీ భారత ప్రభుత్వం 50% నిధులు శాంక్షన్ చేసిన మిగతా సగం నిధులు అప్పటి ప్రభుత్వం ఇవ్వలేకపోయినందున ఆ పనులు ఆగిపోయాయయి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం 50% కేంద్రప్రభుత్వం 50% ఈ పనులు పూర్తి చేయాలని ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క కోరగా మా దగ్గర నిధులు లేవని మొత్తం రైల్వే బ్రిడ్జి కావలసిన ఆర్థిక వనరు వనరులు మీరే చెల్లించి పనులు పూర్తి చేయించాలని ఆయన అన్నారని ఎంపీ తెలిపారు. రెడ్డిపల్లి బైపాస్ దగ్గర బ్రిడ్జి 18 నెలలో శాంక్షన్ చేసి పూర్తి చేయించానని, అలాగే చేగుంట రైల్వే ఓవర్ బ్రిడ్జి కి 45కోట్లు భారత ప్రభుత్వం శాంక్షన్ అయినందున అతి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తిచేసి ఇక్కడి ప్రజలకు ఇచ్చిన హామీని 18 నెలలలోనే పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన హామీని అతి తొందరగా నెరవేరుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి,మాజీ అధ్యక్షుడు చింతల భూపాల్,రాష్ట్ర ఓబిసి బిజెపి కార్యవర్గ సభ్యుడు కరణం గణేష్ రవికుమార్,అధ్యక్షుడు సిర్ణ చంద్రశేఖర్ చేగుంట మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కుమ్మరి నర్సింలు,సీనియర్ నాయకులు రఘువీరారం, నాగభూషణం,సంతోష్‌రెడ్డి, మల్లేష్‌రమేష్ సాయిప్రసాద్, సాయిబాబా, రతన్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎ. రేవంత్ రెడ్డి ముఖాముఖీ

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జూన్ 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా..రేపు ( మంగళవారం )సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి గారు హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఒక పండుగలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు ఇందుకోసం ప్రతీ రైతు వేదిక కి ఒక నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయి అధికారిని నియమించి రైతు వేదికల వద్దకు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, రైతులు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు : రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం పేరు రైతు భరోసా. ప్రవేశపెట్టిందని తెలిపార ు.జిల్లాలో2,54,504 మంది రైతుల ఖాతాల్లో రూ207.14. కోట్లు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు.ఆర్థిక సహాయం అందించడం ద్వారా రైతులకు సాధికారత కల్పించేందుకు




ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తోంది. దేశంలోనే రైతుల కోసం ఇలాంటి పథకాన్ని అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. ఈ పథకం కింద ఎప్పటి కప్పుడు కొత్తగా అర్హత పొందిన రైతులను చేర్చుతున్నారు. రైతు భరోసా పథకం రైతులకు పెట్టుబడి సాయం అందించడమే కాకుండా, గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచ డానికి, తెలంగాణలో వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలపరిచేందుకు దోహదపడుతోంది. అన్నారు.రైతు భరోసా కింద. ఇప్పటి వరకు మెదక్ జిల్లాలో2,54,504 మంది రైతుల ఖాతాల్లో రూ207.14. కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది.ల్ బెడ్ రూమ్ ఇండ్లు,- 20, పింఛన్లు -03, ఎం ప్లాయిమెంట్ -05, ఇతర సమస్యలు -41 మొత్తం 119 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమంలోసంబంధిత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రైవేట్ పాఠశాల యాజమాన్యలు దౌర్జన్యంగా తల్లిదండ్రుల దగ్గర దోసుకుంటున్న అక్రమ వాసులను అరికట్టాలని

**మెదక్ డిఇఓ రాధా కిషన్ కి బీజేవైఎం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది..**

**మెదక్ జూన్ 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో విద్య పేరుతో దోపిడీ జరుగుతున్నది వారి ఇష్టానుసారంగా ప్రస్తుత సంవత్సరానికి ఫీజులను పెంచేసి విధిలేని పరిస్థితుల్లో తల్లిదండ్రులు అప్పులు తెచ్చి కట్టే పరిస్థితికి తెస్తున్నారు. దీనికి తోడు వారు పుస్తకాలు, యూనిఫామ్ వాటితోపాటు వారికి సంబంధించినటువంటి బ్యాగులు మొదలవు ఇతర వస్తువులను ఎక్కువ ధరలకు అమ్మి వ్యాపారం చేస్తున్నారు.దీనికి తోడు ప్రతి తరగతికి మించి ఎక్కువమందిని ఎన్రోల్ చేసుకుంటున్నారు. కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదు అనగా క్రీడా ప్రాంగణం, అగ్నిమాపక



నియంత్రణలు మరియు విద్యార్థులకు సంఖ్యకు సరిపడా టాయిలెట్స్ నిర్మించడం లేదు. శానిటేషన్ మరియు టాయిలెట్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది.ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన సమయసారని పాటించకుండా వారి ఇష్టం వచ్చిన సమయాన్ని పాటిస్తూ విద్యార్థినీ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉదయం 8:40 నిమిషాల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పూర్తి సమయాన్ని విద్యార్థులు పాఠశాలలోనే గడుపుతున్నారు. ఆ సమయంలో ఎలాంటి ఆటలను కూడా వారు ఆడిపించడం లేదు దీనితో వారు శారీరకంగా మరియు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు. కావున మెదక్ జిల్లాలో ఉన్న తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రభుత్వ పాఠశాల సమయసారని ప్రైవేటు పాఠశాలలు కూడా పాటించే విధంగా తగిన ఉత్తర్వులు ఇస్తారని మరియు పైన పేర్కొన్న విధంగా ఇష్టానుసారం వసూలు చేస్తున్నటువంటి ఫీజుల విషయంలో తగు చర్య తీసుకుంటారని మరియు పిల్లల పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫాం, బ్యాగులపై వ్యాపారం చేస్తున్న వారిపై కఠినంగా చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాము ఈ కార్యక్రమం లో సాయి కిరణ్ ఆంజనేయులు చిరంజీవి గారు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు...

## ట్రాక్టర్ లో డీజిల్ లేక 20 రోజుల నుంచి చెత్త సేకరణ చేయడం లేదు

**గ్రామాలు స్వచ్ఛంగా ఉండాలని కేసీఆర్ ట్రాక్టర్లు ఇస్తే అందులో డీజిల్ కూడా పోయని పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంది**
**కాంగ్రెస్ అన్న మార్పు ఇదేనా?**
**పల్లెలపై మీకు ఉన్న పట్టింపు ఇదేనా?**
**సఫాయి కార్మికులకు మూడు నెలల నుంచి జీతాలు కూడా ఇవ్వడం లేదు.**
**ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నారు.**
**రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు గడప కూడా దాటని పరిస్థితి.**
**గ్రామాల్లో కనీసం వీధి లైట్లు పెట్టడానికి కూడా డబ్బులు లేవని అధికారులు చెబుతున్నారు.**
**మీకు హెలికాప్టర్ లో ఇంధనం పోయడానికి డబ్బులు ఉంటాయి కానీ ట్రాక్టర్ లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవు.**
**కాంట్రాక్టర్ల నుంచి 10 శాతం, 20 శాతం కమీషన్ వస్తేనే డబ్బులు రిలీజ్ చేస్తున్నారు.**
**సఫాయి కార్మికులు కమీషన్ ఇవ్వరు కాబట్టి జీతాలు ఇవ్వడం లేదా..?**
**సీఎం రేవంత్ నెలకు ఒకసారి కూడా సచివాలయానికి పోవడం లేదు.**
**హైదరాబాద్ నుంచి ఢిల్లీకి తిరగడమే రేవంత్ కి సరిపోతుంది.**
**నర్సాపూర్ పర్యటనలో భాగంగా మాజీ మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చిప్పల్ తుర్తి గ్రామ సచివాలయాన్ని సందర్శించారు.**



**మెదక్... నర్సాపూర్ జూన్ 23 మెదక్ టుడే న్యూస్** మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్. డీజిల్ లేక గ్రామపంచాయతీ ముందు ఉన్న ట్రాక్టర్ ను 20 రోజుల నుండి తీసే పరిస్థితి లేదు. ట్రాక్టర్ డ్రైవర్, కార్మికుడు ఇక్కడే ఉన్నారు. వారిని అడిగితే డీజిల్ లేక ట్రాక్టర్ ని తీయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త సేకరణకు ట్రాక్టర్ రావడంలేదని ఇక్కడ ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు వారు చెప్పారు. ట్రాక్టర్ కి కనీసం సర్వీసింగ్ చేసే పరిస్థితి లేదు. ట్రాక్టర్ కి ఇన్సూరెన్స్ చేపియ్యడం లేదు. రోడ్ టాక్స్ కట్టడం లేదు. చివరికి డీజిల్ కి కూడా డబ్బులు లేక తాళాలు ఎంపీడీవోకి అప్పచెప్పినమని కార్మికులు చెబుతున్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తేవాలని కేసీఆర్ గారు రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టరు, ట్రాలీ, ట్యాంకరు ఇచ్చి ఇంటింటికీ చెత్తబుట్టలిచ్చి, డంప్ యార్డులు నిర్మించి స్వచ్ఛమైన పల్లెలుగా తయారు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లకు డీజిల్ పోయలేని పరిస్థితిలో ఉంది. మార్పు మార్పు అంటే కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లకు డీజిల్ పోయకపోవడమేనా? ఇదేనా మీరు తెచ్చిన మార్పు?వర్షాకాలం వచ్చింది అంటు రోగాలు వ్యాపిస్తాయి. చెత్త సేకరణ జరగకపోతే దోమలు పెరిగి మలేరియా, డయేరియా లాంటి రోగాలు వస్తాయి. దీనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధ్యత వహించాలి. మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు గడప కూడా దాటని పరిస్థితి రేవంత్ రెడ్డి ప్రభుత్వంది. ఎక్కడైనా మంచినీళ్ళ పైపులు పగిలిపోతే కూడా వాటిని రిపేర్ చేసే పరిస్థితి లేదు. సఫాయి కార్మికులకు మూడు నెలల నుంచి జీతాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సఫాయి కార్మికులకు కుటుంబ పోషణ కూడా కష్టంగా మారింది. ఈ గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సెక్రెటరీని అడుగుతే భయపడుతూ.. ఇప్పటివరకు 80 వేల రూపాయల తన సొంత నిధులను గ్రామపంచాయతీకి ఖర్చులు పెట్టాను అని చెప్పారు. ఆ పెట్టిన 80,000 ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో కూడా తెలియదు. 110 వీధి దీపాలు ఉంటే 80 వీధి దీపాలు కాలిపోయి 30 మాత్రమే పని చేస్తున్నాయి. కనీసం గ్రామాల్లో వీధి దీపాలు పెట్టె పరిస్థితిలో కూడా ఈ ప్రభుత్వం లేదా సీఎం రేవంత్ పాలనలో బి ఆర్ ఎస్ నేతలపై అక్రమ కేసులు, దొంగ కేసులు పెట్టడమే సరిపోతుంది.మీకు హెలికాప్టర్ లో ఇంధనం పోయడానికినీ ట్రాక్టర్ లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవు.కాంట్రాక్టర్ల నుంచి 10 శాతం, 20 శాతం కమీషన్ వస్తేనే డబ్బులు రిలీజ్ చేస్తున్నారు.సఫాయి కార్మికులు కమీషన్ ఇవ్వరు కాబట్టి జీతాలు ఇవ్వడం లేదా..?కేసీఆర్ పానలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ పల్లెలు ఉండేవి.ఇప్పుడు రాష్ట్రం అంతా అస్తవ్యస్తం అయ్యింది.సీఎం రేవంత్ నెలకు ఒకసారి కూడా సచివాలయానికి పోవడం లేదు.హైదరాబాద్ నుంచి ఢిల్లీకి తిరగడమే రేవంత్ కి సరిపోతుంది.ఎంతసేపు బి ఆర్ ఎస్ నేతలను అరెస్టులు చేయడం, కేసులు పెట్టడం కాదు.ఎప్పుడూ జూబ్లీహిల్స్ ప్యాలెస్, కమాండ్ కంట్రోల్ రూమ్ లో కూర్చుంటే మీకు సమస్యలు తెలుస్తాయా.

## కాంగ్రెస్ హయంలోనే నూతన రోడ్లు

**ప్రజల మౌలిక వసతుల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**
**బీ.ఆర్.ఎస్ పార్టీ మోసపూరిత పార్టీ**
**మండలాలను అనుసంధానం చేస్తూ నూతన డబల్ రోడ్డు నిర్మాణాలు**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**ఎలిగేడు, జూన్ 23** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రం నుండి గర్రెపల్లి వరకు రూ 6 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించబోయే డబల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు గ్రామీణ రహదారులు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఎలిగేడు నుండి సుల్తాన్ పూర్ వరకు గర్రెపల్లి రోడ్డు వైపుగా రూపాయలు 6 కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మాయ మాటలతో మభ్యపెట్టి ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే విజయరమణ రావు విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు నాలుగు పోలీస్ స్టేషన్ లను ప్రారంభించుకున్నాం అలాగే త్వరలోనే సుగ్లంపల్లి నుండి ముప్పిరితోట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, నియోజకవర్గంలో ఏడాది లోపు గ్రామీణ రోడ్లు పూర్తి చేస్తాం అని తెలిపారు. గ్రామీణ ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఎమ్మార్వో, ఆర్ అండ్ బి ఏఈ లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతూష్ రావు, అర్షణాలి వెంకటేశ్వర్ రావు, కోరకంటి వెంకట్వేశ్వర్ రావు, నర్హరీ సుధాకర్రెడ్డి, రమేష్ బాబు, బూర్ల సత్యం, సత్యనారాయణ, రమేష్, తిరుపతి, రాంచంద్రం రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం అమలు చేయాలి.. ఏఓకు డివైఎఫ్ఐ ప్రతినిధుల వినతిపత్రం

**అచ్చంపేట రూరల్:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ ( పథకాన్ని అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) అచ్చంపేట డివిజన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డిఓ ఆఫీస్‌కు వెళ్లి ఏవో అమృద్దీన్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ సైదులు (ఘుఅఎబశ్రీబ%)మాట్లాడుతూ% రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దరఖాస్తుల తప్ప అమలు నోచుకోవడం లేదని విమర్శించారు. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించడానికి రాష్ట్ర యువ వికాస్ పథకం ద్వారా అర్హులకు రూ.50 వేల నుండి రూ.5 లక్షల వరకు ఇస్తామని చెప్పిన సర్కార్ రూ. 6000 కోట్లు కేటాయించిందన్నారు సైదులు. ఈ పథకానికి 16 లక్షల 25 వేల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవంనాడు యువ వికాస్ పథకం లబ్ధిదారులకు నిధులను మంజూరు చేస్తామని ప్రచారం చేశారని.. కానీ నిధుల



విడుదలను వాయిదా వేశారని ఆయన గుర్తు చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన లబ్ధిదారులందరికీ నిధులు మంజూరు చేయాలని సైదులు డిమాండ్ చేశారు. సిబిల్ స్కోర్ లేకున్నా నిరుద్యోగ యువతీ యువకులకు ఈ పథకాన్ని అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులని భర్తీ చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతతో కలిసి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని సైదులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు మహేష్, డివిజన్ కమిటీ సభ్యులు ఏలేందర్, డివిజన్ నాయకులు మహేష్ కుమార్, రాజు రవి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై అవగాహన



**గోదావరిఖని,జూన్23,** రామగుండం కమిషనరేట్ పరిధి 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సెక్రెట్ హార్ట్ పాఠశాలలో డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసిపి మార్త రమేష్ హాజరై మాట్లాడుతూ మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా హిల్ యువర్ మైండ్, ప్లాంటే ట్రీ, సే నో టు డ్రగ్స్ అనే నినాదంతో, విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకొని తల్లిదండ్రులకు,గురువులకు, మంచి పేరు తేవాలని కోరారు. నీ కాలనీ నీ చుట్టూ ప్రక్కల ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఏసిపి, సిఐ,ఎస్ఐలు, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రమేష్, భూమేష్, పోలీస్ సిబ్బంది,టీచర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## మొక్కలు నాటిన హిందూ సంఘాలు



**గోదావరిఖని,జూన్23,** గోదావరిఖని పట్టణ పరిధి కోదండ రామాలయం ప్రాంగణంలో భజరంగదళ్ ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బజరంగ్దళ్ పెద్దపల్లి జిల్లా సంయోజక్ ముష్కెసంపత్ యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్త సేవ సప్తహం పేరుతో వృక్షరోహణం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం బజరంగ్దళ్ నిర్వహిస్తుందని, అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ధర్మ రక్షణలో భాగంగా ప్రకృతిని కాపాడుకునే పని కూడా విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ భాగం అని, దేవీ దేవతలను ధర్మ గ్రంథాలు కాపాడుకున్నట్టే ఈ ప్రకృతిని కాపాడుకోవడం కోసం ప్రతి కార్యకర్త పనిచేస్తాడని చెట్టుని, పుట్టని సృష్టిలోని పంచ భూతాలని, దేవతలుగా భావించే హిందూ సమాజం ప్రకృతిని కాపాడే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. రోజురోజుకి పెరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ తేజ సిద్ధమైన జీవన విధానానికి హిందూ సమాజం ముందుండాలని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని, అందుకే మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని, సేవా సురక్ష సంస్కార్ అనే నినాదాన్ని ప్రతి కార్యకర్త పాటిస్తూ ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రతి బజరంగదళ్ కార్యకర్త మూడు మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంయోజక్ విశ్వహిందూ పరిషత్ రాజు, సంపత్, రాజేశం, మేడగోని అరవింద్, శ్రీనివాస్, బాలు, వినయ్ కుమార్, శివ, కిరణ్, నరేష్, లక్ష్మణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి విహెచ్ఆర్ సాయం



**గోదావరిఖని జూన్ 23** బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి రామగుం డం నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబా లకు ఆర్థికంగా ఆదుకుంటూ అండగా నేనున్నానని నిలుస్తున్నారు. ఈ మేరకు సోమవారం రామగుండం కార్పొరేషన్ ఎనిమిదవ డివిజన్ పరిధిలో నిరుపేద ముస్లిం కుటుంబం సయ్యద్ ఖాసిం లారీ డ్రైవర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనారోగ్యంతో ఇంటికే పరిమితమైన సయ్యద్ ఖాసిం కుమార్తె షిఫానా అంజుమ్ అనే యువతి వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందించాలని, విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి సూచన మేరకు, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికారం ప్రతినిధి ఎండి జాహిద్ పాష ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ఎన్. వి రమణారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను హాజరై యువతి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా నేనున్నానంటూ విహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అండగా వ్యాళ్ళ హరీష్ రెడ్డి నిలుస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి అందరికి అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ.. వారికి పేద ప్రజల పక్షాన నిలిచేందుకు భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని, ఈ సందర్భంగా హరీష్ రెడ్డికి యువతి కుటుంబ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణస్వామి, శ్రీనివాసరావు, డాక్టర్ కరుణాకర్, పోచం, సాయి, గోపి, అక్బర్,రాజ్ కుమార్, సజ్జు, ఆరిఫ్, యాకూబ్, కోహెబ్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుద్ధ త్రాగునీటి ప్లాంటుకు దరఖాస్తు



**సుల్తానాబాద్, జూన్ 23 :** ప్రజలకు శుద్ధ త్రాగు నీరును అందించేందుకు సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వాటర్ ప్లాంటుకు అనుమతి ఇవ్వాలని క్లబ్ ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహమ్మద్ నియాజ్ కు అనుమతి కోసం దరఖాస్తు అందించారు. పూసాల లో ప్రజలకు అతి చౌకగా శుద్ధి చేసిన మంచి నీరును అందించే ప్లాంటుకు గతంలో షెడ్డు నిర్మాణం జరిగి ఉన్నది, అట్టి షెడ్డులో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వడం ద్వారా త్వరలో శుద్ధ జల ప్లాంటు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో–ఆర్డినేటర్ వలస నీలయ్య, కో–ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, జూపల్లి తిరుమల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్ల నూతన కార్యవర్గం ఎన్నిక



**గోదావరిఖని,జూన్23,** :రామగుండం బ్రాంచ్ భారతీయ ఎల్ఐసి ఏజెం ట్లసమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య 1964 వార్షిక సర్వసభ్య సమావేశం ఆదివారం ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘ అధ్యక్షులు గుడికం దుల రవి ఆధ్వర్యంలో రామగుండం ఏజెంట్ల సంఘం అధ్యక్షుడిగా జనగామ సదయ్య, ప్రధాన కార్యదర్శిగా కటకం సతీష్, కోశాధికారిగా అంబాల బాబు ఎన్నికయ్యారు.ఈ సవ మావేశం లో ఆలిండియా పొలిటికల్ యాక్షన్ కమిటీ చైర్మన్ బోయినపల్లి ప్రభాకర్ రావు, కరీంనగర్ డివిజన్ అధ్యక్షుడు గట్టు రాజయ్య, ప్రధాన కార్యదర్శి పెంచాల రంగారావు, ఆర్థిక కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు పాల్గొనా న్నరు.ఎన్నికల కమిటీ ప్రతినిధులు గా వి. తిరుపతిరెడ్డి, ఎస్. రమేష్, కె. సత్యనారాయణ, ఈ. కనకయ్య, వేముల శంకర్, అచ్చే వేణు, భాస్కర కుమారస్వామి, ఆకుల సురేష్, కాశెట్టి శివ, చింతల శ్రీనివాస్, పోలే రాజు, చింతం శ్రీనివాస్, టి.ఆర్. రఘు, కందుల శ్రీనివాస్, ఐ. శ్రీనివాస్, ఎం. సత్యం, ఆర్. రవి, కె. శ్రీధ ర్, గొర్రె అనిల్ లు వ్యవహరించారు.ఈ సమా వేశానికి రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన 500 మందికి పైగా ఏజెంట్లు పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095- 9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..